## పీవోతో పరిచయ కార్యక్రమం

యైటింక్లయిన్ కాలనీ, ఏప్రిల్ 7: టీబీజీకేఎస్ ఆర్జీ–2 ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఓసీపీ–3 పీవోగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఉదయ్ హరిజన్‌కు పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. అనంతరం టీబీజీకేఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామ్మూర్తి మాట్లాడుతూ, టీబీజీకేఎస్ సింగరేణి అభివృద్ధిపై ఎల్లవేళలా బాధ్యతతో వ్యవహరిస్తుందన్నారు. ఉత్పత్తి, ఉత్పాదకత, సేఫ్టీకి సంబంధించిన విషయాల్లోసహకరిస్తూ కార్మిక సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా యాజమాన్యం దృష్టికి తీసుకెళ్తున్నట్లు చెప్పారు. ఇక్కడ నాయకులు ఐ సత్యం, బేటి చంద్రయ్య, శ్రీనివాసరెడ్డి, రవీందర్ రెడ్డి, చెల్పూరి సతీశ్, మామిడి తిరుపతి, కూర తిరుపతి, రవితేజ, హమీద్, దాసరి శ్రీనివాస్, రమేశ్, లింగారెడ్డి, సుందర్, వెంకటేష్, హరి ప్రసాద్, కొంరయ్య, రాజేశం, రాకేశ్, శ్రీనివాస్, సదయ్య, రమేశ్, రత్నాకర్‌రెడ్డి, శ్రీనివాస్, నరేశ్, మహేందర్, తదితరులు ఉన్నారు.

# ప్రపంచ ఆరోగ్య దినోత్సవం



ధర్మారం: పీహెచ్‌సీ ఆవరణలో రోగులకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్ సుస్మిత



మంథని రూరల్: ఆరోగ్య కేంద్రంలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు



పాలకుర్తి: మాట్లాడుతున్న పుట్నూర్ ఆరోగ్య కేంద్రం డాక్టర్ సాయి

ధర్మారం, ఏప్రిల్ 7: నందిమేడారంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహించారు. డాక్టర్ సుస్మిత రోగులకు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ప్రతిఒక్కరూ పోషకాహారం తీసుకుని ఆరోగ్యంగా ఉండాలన్నారు. నడక, యోగా చేస్తే ఆరోగ్యంగా ఉంటారన్నారు.

జ్యోతినగర్, ఏప్రిల్ 7: ఎన్టీపీసీ టౌన్‌షిప్‌లో ఆరోగ్య నడక కార్యక్రమాన్ని చేపట్టారు. ఎన్టీపీసీ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ చందన్‌కుమార్ సమంత పాల్గొని ఆరోగ్య సూచనలు చేశారు. అనంతరం స్థానిక ఎన్టీపీసీ ధన్వంతరి దవాఖానలో రామగుండం ఐఎంఏ డాక్టర్ లక్ష్మీవాణి, కరీంనగర్ అపోలో రిచ్ దవాఖాన డాక్టర్ దివ్యసాయి రోజువారి దినచర్యలో ఆరోగ్య సంరక్షణ నియమకాల ప్రాముఖ్యతను వివరించారు.

మంథని రూరల్, ఏప్రిల్ 7: ఎక్లాస్‌పూర్‌లోని పల్లె దవాఖానలో సోమవారం డాక్టర్ జ్యోతి (స్వప్న) ప్రపంచ ఆరోగ్య దినోత్సవంపై అవగాహన కల్పించారు. ఇక్కడ పల్లె దవాఖాన డాక్టర్ జ్యోతి, ఏఎన్ఎం స్వప్న, ఆశ కార్యకర్తలు ఉన్నారు.

పాలకుర్తి, ఏప్రిల్7: పుట్నూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నవజాత శిశువుల తల్లులతో సమావేశం నిర్వహించారు. మరణాలను తగ్గించడానికి తల్లులు నవజాత శిశువుల దీర్ఘకాలిక ఆరోగ్యాన్ని ప్రోత్సహించాలని పీహెచ్‌సీ డాక్టర్ సాయి సూచించారు.

## 'సన్నబియ్యం'పై కమలనాథుల ప్రచారం

- అయోమయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు



గోదావరిఖని జవహర్‌నగర్‌లో రేషన్‌షాపు వద్ద నిరసన తెలుపుతున్న బీజేపీ శ్రేణులు

కోల్‌సిటీ, ఏప్రిల్ 7: రేషన్‌షాపుల్లో ఇచ్చే సన్న బియ్యం కేంద్రమే ఇస్తోందంటూ కమలనాథులు ప్రచారం చేస్తుండగా, కాంగ్రెస్ నాయకులు అయోమయంలో పడ్డారు. కార్పొరేషన్ పరిధిలో రేషన్‌షాపుల ద్వారా సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఉగాది రోజునే స్థానిక ఎమ్మెల్యే చేతులమీదుగా తహసీల్దార్ సమక్షంలోనే లబ్ధిదారులకు లాంఛనంగా ప్రారంభించారు. సోమవారం కూడా కొన్ని డివిజన్లలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. అయితే ప్రభుత్వ అధికారిక కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ల చేతులమీదుగా లాంఛనంగా ప్రారంభించడమేగాకుండా వారిని శాలువాలో సత్కరిస్తుడడంతో బల్దియా పరిధిలో ప్రొటోకాల్ ఉండదా..? అని పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అయితే కాంగ్రెస్ నాయకులు వెళ్లాక.. బీజేపీ నాయకులు రేషన్‌దుకాణాల వద్దకు చేరుకొని కాంగ్రెస్ వైఖరి ఎండగడుతున్నారు. ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున పంపిణీ చేసే సన్నబియ్యంలో కేంద్ర ప్రభుత్వం ఐదు కిలోలు ఇస్తుందని, కాంగ్రెస్ సర్కారు కేవలం ఒక్క కిలో మాత్రమే ఇస్తుందని లబ్ధిదారులకు చెప్పడం, అక్కడ ప్రధాని మోడీ ఫొటోను ప్రదర్శించడంతో కాంగ్రెస్ గ్రాఫ్ ఒక్కసారిగా తగ్గిపోయే పరిస్థితి కనిపిస్తున్నది. ఇలా ఏ డివిజన్‌లో కాంగ్రెస్ నాయకులు ప్రారంభిస్తారో.. అక్కడికి బీజేపీ నేతలు వెళ్లి రేషన్ షాపుల వద్ద మోడీ ఫొటోలను పెట్టడం, వాస్తవాలను చెప్పడంతో ఇరు పార్టీల మధ్య విభేదాలు రాజకీయ వాతావరణం వేడెక్కుతున్నది. ఈ పరిణామం ఎక్కడి వరకు దారి తీస్తుందోనని చర్చించుకుంటున్నారు.

### అధికారిక కార్యక్రమమే..

సన్నబియ్యం పంపిణీ అధికారిక కార్యక్రమం. కార్పొరేషన్‌లో ముందుగా స్థానిక ఎమ్మెల్యే చేతుల మీదుగా అధికారికంగా ప్రారంభించాం. తర్వాత మిగతా డివిజన్లలో మాజీ కార్పొరేటర్లు ప్రారంభించడం అనేది అక్కడి ప్రజల ఇష్టం మీద ఆధారపడి ఉంటుంది.

**- కుమారస్వామి, తహసీల్దార్ (రామగుండం)**

## ఉచితంగా పాలిటెక్నిక్ కోచింగ్

గోదావరిఖని, ఏప్రిల్ 7: సింగరేణి పాఠశాల సెక్టార్2లో పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు పాలిటెక్నిక్ కోర్సుల్లో ప్రవేశం కోసం ఉచిత కోచింగ్ ఇవ్వనున్నట్లు సింగరేణి ఆర్జీ–1 అధికార ప్రతినిధి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సింగరేణి పాఠశాలలో పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులతో పాటు ఇతర పాఠశాలలో చదువుకున్న సింగరేణి ఉద్యోగుల పిల్లలు పాలిసెట్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఉచితంగా బోధన తరగతులు చేపడుతామన్నారు. మరిన్ని వివరాల కోసం సెక్టార్–2 పాఠశాలలో సంప్రదించాలని సూచించారు.

## బాలికలకు వైద్య పరీక్షలు

జ్యోతినగర్, ఏప్రిల్ 7: స్థానిక ఎన్టీపీసీ ఈడీసీ మిలినీయం హాల్‌లో సోమవారం ఎన్టీపీసీ సీఎస్ఆర్, ఎన్టీపీసీ ప్రభావిత గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినులకు స్కీనింగ్ మెడికల్ వైద్య శిబిరంతో వైద్యులు పరీక్షలు చేశారు. నెలపాటు విద్యార్థినుల విద్యాభివృద్ధి కోసం రెసిడెన్షిల్ విద్యతోపాటు వివిధ సంస్కృతి రంగాల్లో రాణించేలా నిర్వహించే శిక్షణకు 120మంది బాలికలకు గానూ 194మంది పరీక్షకు హాజరైనట్లు యాజమాన్యం పేర్కొన్నది.

## భూగర్భ జలాల అభివృద్ధికి సింగరేణి శ్రీకారం



సమావేశంలో మాట్లాడుతున్న సింగరేణి సీఎండీ బలరాం

గోదావరిఖని, ఏప్రిల్7: సింగరేణి ప్రాంతంలో భూగర్భ జలాల అభివృద్ధికి సింగరేణి సంస్థ సింగరేణి నీటి బింధువు–జల సింధువు కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు సింగరేణి సీఎండీ బలరాం పేర్కొన్నారు. సోమవారం సింగరేణి భవన్ నుంచి వీడియో సమీక్ష సమావేశం ద్వారా ఏరియా జీఎంలు, ఉన్నతాధికారులతో సీఎండీ మాట్లాడారు. పర్యావరణహిత మైనింగ్‌ను పాటిస్తూ, కోట్లాది మొక్కలను దేశవ్యాప్తంగా నాటి మంచి పేరు తెచ్చుకున్న సింగరేణి పర్యావరణహిత ప్రయోజకరమైన కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. సింగరేణి వ్యాప్తంగా 50మినీ చెరువుల అభివృద్ధితో భూగర్భ జలాల పెంపుదలకు ప్రత్యేక ప్రణాళిక ఏర్పాటు చేసిందన్నారు. నీటి కుంటలుగా మూతపడిన ఓసీ సంపులు, ఓవర్ బర్డెన్ గుట్టల మధ్య నీటి తటాకాల ఏర్పాటుతో ఎండకాలంలో సింగరేణి ప్రాంత ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందించే ప్రయత్నం చేస్తామన్నారు. ఇక్కడ సింగరేణి డైరెక్టర్లు డీ సత్యనారాయణరావు, ఎల్వీ సూర్యనారాయణ, కే వెంకటేశ్వర్లు, కోల్ మూమెంట్ ఈడీ ఎస్‌డీ సుభానీ, ఫారెస్ట్ సలహాదారుడు మోహన్ పరిగెన్, తదితరులు ఉన్నారు.

## క్రీడలతో మానసికోల్లాసం



విజేత పోలీస్ టీమ్‌కు ట్రోఫీ అందజేస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

పెద్దపల్లి టౌన్, ఏప్రిల్7: క్రీడలు శారీక దృఢత్వంతోపాటు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు పేర్కొన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఐఎంఏ ఆధ్వర్యంలో సోమవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో డాక్టర్స్ వర్సెస్ పోలీసులు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. విజేతగా నిలిచిన పోలీస్ టీమ్‌కు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ట్రోఫీతోపాటు బహుమతిగా రూ.50వేలు, రన్నరప్‌గా నిలిచిన వెటర్నరీ డాక్టర్స్ టీమ్‌కు రూ.25వేలు అందజేశారు. ఐఎంఏ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. ఇక్కడ జిల్లా వైద్యాధికారి డాక్టర్ అన్నప్రసన్న కుమారి, డీపీవో ఆదిరెడ్డి, ఏసీపీ గజ్జి కృష్ణ, సీఐలు ప్రవీణ్‌కుమార్, సుబ్బారెడ్డి, ట్రాఫిక్ సీఐ బర్ల అనిల్‌కుమార్, ఎస్ఐలు లక్ష్మణ్‌రావు, మల్లేశ్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్, ఏడీఏ శ్రీనాథ్, ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ రమాకాంత్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ప్రణీత్, తదితరులు ఉన్నారు.

## మాతాశిశు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

పెద్దపల్లి, ఏప్రిల్7: భవిష్యత్‌తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే మాతాశిశు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని డీఎంహెచ్‌వో డాక్టర్ అన్నప్రసన్న కుమారి పేర్కొన్నారు. సోమవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రభుత్వ దవాఖానల్లో మెరుగైన వైద్య సేవలందించేందుకు కృషి చేస్తుందని చెప్పారు. తల్లిదండ్రులు ఆరోగ్యంగా ఉన్నప్పుడు వారికి పుట్టే పిల్లలకు ఆరోగ్యంగా ఉండడానికి అవకాశం ఉంటుందన్నారు. మహిళలు గర్భం దాల్చినప్పటి నుంచి అదనంగా మంచి ఆహారం తీసుకోవాలని, ప్రతి నెల వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ప్రభుత్వం దవాఖానల్లో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రసవం ఖచ్చితంగా ఆస్పత్రిలోనే జరిగే విధంగా చూసుకోవాలన్నారు.

## తాగునీటికి ఇబ్బందులు రానివ్వద్దు

పెద్దపల్లి రూరల్, ఏప్రిల్ 7: ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో గ్రామాల్లో తాగునీటి సమస్యకు ఇబ్బందులు రానివ్వద్దని పెద్దపల్లి ఎంపీడీవో కొప్పుల శ్రీనివాస్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వేసవిలో తాగునీటి సమస్యలు రాకుండా చూడాలని, పారిశుధ్య పనులను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. అర్హులందరికీ ఉపాధిహామీ పని కల్పించాలని సూచించారు. ఇక్కడ ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, తదితరులు ఉన్నారు.

## అన్‌స్కిల్డ్ వర్కర్స్ వేతనాలపై సమీక్ష

గోదావరిఖని, ఏప్రిల్ 7: రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి బోర్డు సమావేశంలో అనర్హత కలిగిన అన్‌స్కిల్డ్ వర్కర్స్ కనీస వేతనాలపై చర్చించినట్లు సలహా మండలి బోర్డు చైర్మన్ జనక్‌ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 1948 మినిమమ్ వేతనాల చట్టంలోని డా ఐక్రాయిండ్ ఫార్ములా ప్రకారం లెక్కించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. దీంతో షెడ్యూల్ ఎంప్లాయిమెంట్ కోసం వేతనాలను లెక్కించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. ఇక్కడ బోర్డు సభ్యులు శ్యాంసుందర్ జాజు, ఎస్ నర్సింహారెడ్డి, పిచ్చిరెడ్డి, ఎండీ యూసుఫ్, శ్రీనివాస్‌రెడ్డి, నాథెట్ల రాజు, ప్రొఫెసర్ రవి, బసాని చంద్రశేఖర్ ఉన్నారు.

## కేసు నమోదు

పెద్దపల్లి రూరల్, ఏప్రిల్ 7: పెద్దపల్లి మండలం సబ్బితం గ్రామంలో ఒంటరి మహిళపై దాడి ఘటనపై వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు బసంత్‌నగర్‌ఎస్ఐ స్వామి తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన తోట లక్ష్మి ఒంటరిగా ఉంటున్నది. లక్ష్మి ఇంటి పక్కనే సమీప బంధువులైన జక్కుల శంకరయ్య, కనకమ్మకు ఇంటికి వచ్చే కరెంట్ వైర్ విషయంలో గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే లక్ష్మి తన ఇంటి కరెంట్ వైర్లు ఎందుకు తొలగించారని శంకరయ్య, కరకమ్మను ప్రశ్నించింది. దీంతో ఆదివారం సాయంత్రం సుమారు 7గంటల ప్రాంతంలో శంకరయ్య, కనకమ్మ లక్ష్మిపై ఇనుపరాడ్‌తో దాడి చేశారు. తీవ్రంగా గాయపడిన లక్ష్మిని స్థానికులు 108 అంబులెన్స్ ద్వారా దవాఖానకు తరలించారు. బాధితురాలు లక్ష్మి సోదరుడు సాతిని మల్లయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE IInd ADDL. JUNIOR CIVIL JUDGE AT GODAVARIKHANI
O.S.No. 54 of 2023
Between:
Thakur Ram Singh ...Plaintiff.
And
Thakur Ayodya Singh & Another ...Defendants
To,
1. Thakur Ayodya singh S/o Kishan Singh, 60 Yrs, Occ: Bussiness, R/o.Mazeed corner area, Ramgundam Mandal, Dist: Peddapalli Cell: 8886000996.
2. Thakur Makhan Singh S/o Kishan Singh, 54 Yrs, Occ: Business, R/o Mazeed corner area, Ramgundam Mandal, Dist: Peddapalli Cell: 9849004444.
Defendant.No. 1 & 2
NOTICE
Whereas the above named Plaintiff have filed A sult for perpetual injunction in respect of the dilapidated and dismantled house Site B.no. 3-5-24, Ward no. 22 (New), 3 (Old) total extent of 190 Sq.Yds situated at Ramagundam Mazeed Area, Rama Talkies Road, sub road of Ramagundam Municipality of Ramagundam Mandal Dist: Peddapalli, against the defendants no. 1 & 2.
That the said case is posted on 27.06.2025 for your appearance at 10.30 A.M before the said court.
Therefore you are hereby directed to appear before the said court along with documents to claim your defense if any. Otherwise the matter will be decided ex-parte against you.
"By Order of the Court"
Sd/- KVLN Hari Babu & B. ANJANEYULU, Advocates
Manthani. Cell: 9014222255

## వైద్య శిబిరానికి స్పందన

రామగిరి, ఏప్రిల్ 7: లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ, రేకుర్తి కంటి దవాఖాన సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం లద్నాపూర్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. మాజీ ఎంపీటీసీ వనం రాంచందర్‌రావు, బర్ల శ్రీనివాస్ సహకారంతో నిర్వహించిన శిబిరంలో 103మందికి లయన్స్ క్లబ్ డైరెక్టర్ డా శరణ్యయాదవ్, టెక్నీషియన్ ప్రభాకర్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు చేశారు. శిబిరంలో రేకుర్తి కంటి దవాఖాన చైర్మన్ కొండ వేణుమూర్తి, వైస్‌చైర్మన్ చిదుర సురేశ్, క్లబ్ అధ్యక్షుడు మొలుమూరు శ్రీనివాస్, డైరెక్టర్ మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి, కార్యదర్శి అబ్బు కేశవరెడ్డి, ఉపాధ్యక్షుడు కళాధర్‌రెడ్డి, క్లబ్ సభ్యులు మేకల మారుతి, పరంకుశం, శ్రీనివాస్‌చారి, తీగల శ్రీధర్, కాటం సత్యం, మాజీ సర్పంచ్ స్వామిగౌడ్, మధుగౌడ్ ఉన్నారు.

## నాణ్యమైన విద్యుత్ అందిస్తాం

పెద్దపల్లి రూరల్, ఏప్రిల్ 7: వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని టీజీ ఎన్పీడీసీఎల్ ఎస్ఈ కంకటి మాధవరావు పేర్కొన్నారు. పెద్దపల్లి మండలం రాఘవాపూర్‌లోని విద్యుత్ సర్కిల్ భవన సముదాయంలో సోమవారం పెద్దపల్లి సర్కిల్ పరిధిలోని డీఈలు, ఏడీఈలు, ఏఈలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ, విద్యుత్ డిమాండ్ రోజురోజుకు పెరుగుతున్న క్రమంలో వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడంలో చేపట్టాల్సిన అన్నిరకాల కార్యాచరణ ప్రణాళిక చర్యలను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. విద్యుత్ సరఫరాలో అధిక లోడ్ ఉండే ట్రాన్స్‌ఫార్మర్లను గుర్తించి అంతకంటే ఎక్కువ సామర్థ్యం గల ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాలన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో రెవెన్యూ కలెక్షన్లలో 16సర్కిళ్ల పరిధిలో పెద్దపల్లికి మొదటి స్థానం రావడంతో విద్యుత్ అధికారులను అభినందించారు. సమావేశంలో పెద్దపల్లి సర్కిల్ పరిధిలోని డీఈలు, ఏడీఈలు, ఏఈలు, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విచారణ చేపట్టాలి

పెద్దపల్లి కమాన్, ఏప్రిల్ 7: పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై విచారణ చేపట్టాలని జిల్లా కేంద్రంలో సోమవారం రాత్రి పాస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇండియన్ మిషన్ స్కూల్ నుంచి బస్టాండ్ వరకు కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఇక్కడ అధ్యక్షుడు షద్రక్ పాస్టర్ సుదర్శన్, పాస్టర్లు, క్రిస్టియన్లు ఉన్నారు.

## కేంద్రం కుట్రలను వివరించేందుకు పాదయాత్ర

సుల్తానాబాద్‌రూరల్, ఏప్రిల్ 7: కేంద్రం కుట్రలను ప్రజలకు వివరించేందుకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ గ్రామగ్రామాన పాదయాత్ర చేపట్టారని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్, కార్యక్రమ నియోజకవర్గ ఇన్‌చార్జి పట్టేల్ రమేశ్‌రెడ్డి పేర్కొన్నారు. జై బాపు జైభీమ్, జై సంవిధాన్ అనే నినాదంతో రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ అధిష్టానం పిలుపు మేరకు ఐతరాజ్‌పల్లి నుంచి భూపతిపూర్ వరకు సోమవారం కాంగ్రెస్ నాయకులు, ఎమ్మెల్యే విజయరమణారావుతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఇక్కడ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్యగౌడ్, తదిరులు ఉన్నారు. అలాగే అల్లీపూర్, రేగడిమద్దికుంటలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.

## రణదీవే వర్ధంతి

జ్యోతినగర్, ఏప్రిల్ 7: సీఐటీయూ వ్యవస్థాపక అధ్యక్షుడు బీటి రణదేవే వర్ధంతి సభ సోమవారం స్థానిక ఎన్టీపీసీలోని సీఐటీయూ కార్యాలయంలో జరిగింది. రణదీవే చిత్రపటానికి సీఐటీయూ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఇక్కడ స్థానిక సీఐటీయూ నాయకులు ఎన్ భిక్షపతి, ఎం రామాచారి, లక్ష్మారెడ్డి, నాంసాని శంకర్, రాజ్‌కుమార్, మల్లేశ్, శ్రీనివాస్, నాగభూషణం, విజయ్, లక్ష్మయ్య, సంపత్, తదితరులు ఉన్నారు.

## అవగాహన కలిగిఉండాలి

సుల్తానాబాద్‌రూరల్, ఏప్రిల్ 7: ప్రతిఒక్కరూ తప్పనిసరిగా వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని గర్రెపల్లి పీహెచ్‌సీ వైద్యుడు ఉదయ్ కుమార్ పేర్కొన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం వైద్య సిబ్బంది, గ్రామస్తులు కలిసి గ్రామంలో ర్యాలీ తీశారు. లింగనిర్ధారణ, ఆడ పిల్లల సంరక్షణ, అసంక్రమిత వాధ్యులు, సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ ఫైలేరియా, లెప్రసీ, కుటుంబ నియంత్రణతోపాటు తదితర వాధ్యులపై వైద్యుడు ఉదయ్‌కుమార్ వివరించారు. ఇక్కడ సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు, సీహెచ్‌సీ సిబ్బంది, ఆశ కార్యకర్తలు ఉన్నారు.



ధర్మారం: ఎంపీడీవోకు సమ్మె నోటీస్ పత్రాన్ని అందజేస్తున్న రవీందర్, జీపీ కార్మికులు



పాలకుర్తి: ఎంపీడీవోకు సమ్మె నోటీస్ పత్రం అందజేస్తున్న పంచాయతీ సిబ్బంది, నాయకులు

## సమస్యలు పరిష్కరించాలి

- లేదంటే 19 నుంచి నిరవధిక సమ్మె
- సీఐటీయూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సీపెల్లి రవీందర్

ధర్మారం/పాలకుర్తి, ఏప్రిల్ 7: గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, లేదంటే ఈ నెల 19 తర్వాత నుంచి నిరవధిక సమ్మె చేపట్టనున్నటు సీఐటీయూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సీపెల్లి రవీందర్ వెల్లడించారు. తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ధర్మారం, పాలకుర్తి మండల కేంద్రాల్లోని ఎంపీడీవో కార్యాలయాల్లో ఎంపీడీవోలకు సమ్మె నోటీస్ అందజేశారు. గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మికులకు కనీస వేతనాలు అందించి, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఇక్కడ సీఐటీయూ ధర్మారం మండల అధ్యక్ష, కార్యదర్శులు ఆకుల రాజయ్య, ఎదుల్ల రవికుమార్, శ్రీనివాస్, రాగుల మల్లేశ్, కుమార్, గంగాధర్, డేలానాయక్, శ్రీనివాస్, విజయ, రమణాచారి, రాజేశం, తదితరులు ఉన్నారు. అలాగే పాలకుర్తిలో సీఐటీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు కట్ల స్వామి, బూడిద రామస్వామి, నాయకులు ఎండీ రఫీ, స్వరూప, బొంకూరి రామస్వామి, కుక్క అనిల్, మల్లేశ్, లక్ష్మి, రాగుల వెంకటేశ్, దుర్గం దుర్గమ్మ, పంచాయతీ సిబ్బంది, తదితరులు ఉన్నారు.



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న లింగాపూర్ వాసులు

## లింగాపూర్‌ను జీపీగానే కొనసాగించాలి

గోదావరిఖని, ఏప్రిల్ 7: అంతర్గాం మండలంలోని లింగాపూర్‌ను గ్రామ పంచాయతీగానే కొనసాగించాలని మాజీ సర్పంచ్ అర్షనపల్లి మల్లేశ్వరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామస్తులు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. లింగాపూర్ గ్రామస్తుల ఏకగ్రీవ తీర్మానం మేరకు రామగుండం కార్పొరేషన్‌లో తమ గ్రామాన్ని విలీనం చేయవద్దని కోరారు. ఇక్కడ గ్రామస్తులు ఇరికిల్ల పద్మ, శంకరమ్మ, మాజీ ఎంపీటీసీ కందుల సత్తయ్య, అర్షనపల్లి రాజు, నిమ్మరాజుల సాగర్, రాజయ్య, విజయమ్మ, పద్మ, శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.

## కౌలు రైతు కుటుంబానికి చేయూత

మంథని, ఏప్రిల్ 7: మంథనికి చెందిన మండల రమేశ్ అనే కౌలురైతు అప్పుల బాధతో 2017లో ఆత్మహత్యకు పాల్పడగా, బాధిత కుటుంబానికి రూరల్ డెవలప్‌మెంట్ సర్వీస్ సొసైటీ, రైతు స్వరాజ్యవేదిక నిర్వాహకులు సోమవారం చేయూతనందించారు. బాధిత కుటుంబ సభ్యులకు ఆర్డీఎస్ఎస్ నిర్వాహకులు రూ.4వేల ఆర్థిక సాయం అందించడంతో పాటు పిండి వంటల విక్రయ కేంద్రం పెట్టించారు. ఈ సందర్భంగా ఈ షాపును రైతు స్వరాజ్య వేదిక రాష్ట్ర కమిటీ ప్రతినిధి కర్ణాటకపు సమ్మయ్య ప్రారంభించారు. ఇక్కడ రైతు స్వరాజ్య వేదిక రాష్ట్ర, జిల్లా నాయకులు కొండల్ రెడ్డి, ముక్క ఐలయ్య, తదితరులు ఉన్నారు.

### కూతురు ప్రేమ పెండ్లి చేసుకున్నదని..

## జూలపల్లిలో తండ్రి ఆత్మహత్య



అజ్గర్ పాషా(ఫైల్)

జూలపల్లి, ఏప్రిల్ 7: అల్లారు ముద్దుగా పెంచి పెద్ద చేసిన కూతురు తనకు తెలియకుండా పెండ్లి చేసుకున్నదని ఆ తండ్రి మానసికంగా కుంగిపోయాడు. కొద్ది రోజుల నుంచి తనలో తానే మానసిక వ్యథ అనుభవించాడు. చివరకు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోవడం కలచివేసింది. జూలపల్లి ఎస్ఐ సనత్‌కుమార్ వివరాల ప్రకారం.. జూలపల్లి మండలకేంద్రానికి చెందిన అజ్గర్‌పాషాకు భార్య, ఇద్దరు కూతుళ్లున్నారు. నీటి పారుదల శాఖలో లస్కర్‌గా పని చేస్తూనే.. కొంతభూమి కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నాడు. ఏడాది క్రితం పెద్ద కూతురు సాదియాబేగంకు పెండ్లి చేశాడు. చిన్న కూతురు సల్మా ఇంటి వద్దే ఉంటున్నది. ఇంట్లో ఎవరికి తెలియకుండా మార్చి 27న ఓ యువకుడిని ప్రేమ పెండ్లి చేసుకున్నది. విషయం తెలిసిన తండ్రి జీర్ణించుకోలేకపోయాడు. తనకు తెలియకుండా పెండ్లి చేసుకున్నదని మానసికంగా కుంగిపోయాడు. ఈ క్రమంలో కౌలుకు తీసుకున్న పొలం వద్ద ఆదివారం ఉదయం గడ్డి మందు తాగి అపస్మారకస్థితికి చేరుకున్నాడు. చుట్టుపక్కల రైతులు గమనించి కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చారు. వెంటనే అతన్ని వైద్య కోసం కరీంనగర్‌లోని సర్కారు దవాఖానకు తరలించారు. మెరుగైన వైద్యం కోసం అక్కడి నుంచి వరంగల్‌లోని ఎంజీఎం దవాఖానకు తీసుకెళ్లారు. అదే రోజు చికిత్స పొందుతుండగా పరిస్థితి విషమించి రాత్రి 8.30 గంటలకు మృతి చెందాడు. అజ్గర్‌పాషా భార్య మహబూబా ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పుట్ట మధూకర్ పరామర్శ



బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న పుట్ట మధూకర్

మంథని, ఏప్రిల్ 7: స్థానిక సుభాష్‌నగర్‌కు చెందిన లక్కెపూర్ మాజీ సర్పంచ్, కాంట్రాక్టర్ తాటికొండ కిష్టస్వామిగౌడ్ ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ సోమవారం పరామర్శించారు. కిష్టస్వామిగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు, స్థానికులు, తదితరులు ఉన్నారు.

## సత్వర పరిష్కారం చూపాలి

- కలెక్టర్ కోయ శ్రీహర్ష
- ప్రజావాణిలో అర్జీల స్వీకరణ



ప్రజావాణిలో దరఖాస్తు స్వీకరిస్తున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి, ఏప్రిల్ 7: ప్రజావాణిలో స్వీకరించిన అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ దాసరి వేణుతో కలిసి ప్రజావాణిలో ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులను సంబంధిత శాఖలకు త్వరగా పంపించాలని కలెక్టరేట్ సిబ్బందికి సూచించారు. అధికారులు సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకూడదని స్పష్టం చేశారు. ఇక్కడ జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది ఉన్నారు.

## 'హరితహారం' చెట్లు నరికివేత



మంగపేట రహదారి వెంట నరికివేసిన హరిహారం చెట్లు

కాల్వశ్రీరాంపూర్, ఏప్రిల్ 7: పల్లెలన్నీ పచ్చగా ఉండాలనే ఉద్దేశంతో తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ హరితహారం పథకాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టారు. రహదారులు, ప్రదాన సముదాయాల వద్ద మొక్కలు నాటించగా, ప్రస్తుతం అవి ఏపుగా పెరిగి ఆహ్లాదాన్ని పంచుతున్నాయి. వృక్షాలు విద్యుత్ తీగలకు తగులుతున్నాయనే సాకుతో గొడ్డలి వేటుకు బలైపోతున్నాయి. మంగపేట నుంచి పెద్దపల్లికి వెళ్లే ప్రధాన రహదారి వెంట హరితహారంలో నాటిన మొక్కలు ఏపుగా పెరిగి వృక్షాలుగా అయ్యాయి. విద్యుత్ తీగలకు తగులుతున్నాయంటూ సిబ్బంది ఇష్టారాజ్యంగా నరికివేశారు. సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదంటూ పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయ మై లైన్ ఇన్‌స్పెక్టర్ దస్తగిరిని వివరణ కోరగా, ప్రధాన రహదారి వెంట ఉన్న విద్యుత్ తీగలకు తగులుతుండడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చెట్ల కొమ్మలు తొలగించామని తెలిపారు.

## ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా?

యైటింక్లయిన్ కాలనీ, ఏప్రిల్ 7: సింగరేణి ఓసీపీ–3 సీహెచ్‌పీ నుంచి సెంటినరీకాలనీ వరకు రోడ్డు శిథిలమై అనేక ప్రమాదాలు జరిగి కార్మికుల ప్రాణాలు పోతున్నా యాజమాన్యం పట్టించుకోవడం లేదని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి ఆరోపించారు. ఈ మేరకు సోమవారం గుంతలు పడిన రోడ్డును సీఐటీయూ ఆధ్వర్యంలో పరిశీలించారు. రోడ్డు గుంతలు పడి ప్రమాదాలకు నిలయంగా మారిందన్నారు. గోదావరిఖని నుంచి సెంటినరీకాలనీ వరకు లైటింగ్‌తో కూడిన డివైడర్ రోడ్డు ఏర్పాటు చేయాలని, లేదంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని తెలిపారు. ఇక్కడ బానోత్ వినయ్, కుంట ప్రవీణ్‌కుమార్, వెంకన్న, వినేష్, శ్రవణ్, కిశోర్, శివకుమార్, సంతోష్, మల్లికార్జున్, సునీల్, రాకేశ్, వినయ్ ఉన్నారు.

## అంబులెన్స్ సేవలు ప్రారంభం

మంథని, ఏప్రిల్ 7: పట్టణానికి చెందిన ప్రముఖ సేవా సంస్థ శ్రీ సీతారామ సేవ సదన్ ఆధ్వర్యంలో ఉచిత అంబులెన్స్ సేవలు సోమవారం ప్రారంభించారు. శ్రీ గాయత్రీ నిత్యాన్నదాన సత్రం, బ్రాహ్మణ సేవా సంఘం వారి అభ్యర్థన మేరకు ధర్మపురి ప్రజల సేవ కోసం ఉచితంగా అంబులెన్స్‌ను ప్రారంభించారు. ఇక్కడ శ్రీ సీతారామ సేవా సంఘం సంస్థ అధ్యక్షుడు కేవీఎల్ఎన్ హరిబాబు, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, కార్యదర్శి దుద్దిళ్ల గణపతి, కోశాధికారి అంబరీష్‌రావు, సంయుక్త కార్యదర్శి పల్లి ప్రహ్లాద్, కార్యవర్గ సభ్యులు సువర్ణ మహదేవ్, గట్టు ప్రదీప్, న్యాయవాది శశిభూషణ్ కాచే పాల్గొన్నారు.



అంబులెన్స్‌ను ప్రారంభిస్తున్న సేవా సదన్ సభ్యులు